## అక్రమ నిర్మాణాలపై డీపీఓకు వార్డుసభ్యుల ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వార్డుసభ్యులు మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి రమణామూర్తికి ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్లు 74, 75, 76 లోని నీమ్ నెస్ట్, సర్వేనంబర్లు 402 నుంచి 405, 409, 412లోని రేణుక సహస్ర ఇన్‌ఫ్రా వెంచర్లలో గ్రామపంచాయతీ నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. సర్పంచ్, బిల్‌కలెక్టర్ల సహకారంతో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని నిర్మాణాలపై సమాచారం ఇచ్చినప్పటికి పనులు ఆపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. 14, 15 ఆర్థిక సంఘం నుంచి మంజూరైన నిధులతో కరెంట్ బిల్లులు, సిబ్బంది వేతనాలు చెల్లిస్తున్నారని, తమ వార్డుల్లో అభివృద్ధి పనులు చేయడానికి నిధులు లేవని గత 4 ఏళ్లలో పనులు చేయక ప్రజలు తమను నిలదీస్తున్నారని తెలిపారు. గ్రామకంఠం స్థలాల్లో సెట్‌బ్యాక్ లేకుండా సిసి రోడ్డుపైకి జరిగి నిర్మాణాలు చేసే వారిపై వార్డుసభ్యులు ఫిర్యాదు చేసినప్పటికి సర్పంచ్ నుంచి స్పందన లేదన్నారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుండంతో గ్రామపంచాయతీకి రావాల్సి ఆదాయానికి గండి పడుతుందని దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వార్డుసభ్యులు డీపీఓకు విజ్ఞప్తి చేశారు. వార్డుసభ్యులు బేలె సురేశ్,గుండ్ల అంజనేయులు,ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆరుట్ల నిర్మల, భర్తకు గణేశ్, పూస బాలమణి, సామల భవాని, కందుల మంజుల, గుమ్మడి సరిత, కోప్షన్ సభ్యులు ఎముకె నాగరాజులు ఫిర్యాదు చేశారు.

## జాతీయ యువజనోత్సవాలకు ఏయూ విద్యార్థి ఎంపిక



జాతీయ యువజనోత్సవాలకు ఎంపికైన విఘ్నేష్‌ను అభినందిస్తున్న ఏయూ వీసీ రామచంద్రం

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** జాతీయ యువజన ఉత్సవాలకు ఏయూ విద్యార్థి విఘ్నేష్ ఎంపిక అయ్యారు. ఘట్‌కేసర్ మండలం అనురాగ్ విశ్వవిద్యాలయంలో సీఎస్ఈ చివరి సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటర్ విఘ్నేష్‌ను ఈనెల 12 నుంచి 16 వరకు కర్నాటక రాష్ట్రం హుబ్లీలో జరిగే జాతీయ యువజనోత్సవానికి అధికారులు ఎంపిక చేశారు. జాతీయ సేవా పథకం వాలంటర్‌గా విఘ్నేష్ అందిస్తున్న సేవలను గుర్తించి జాతీయ ఉత్సవాలకు పింపించారు. ఈసందర్భంగా ఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, యూనిట్ ప్రోగ్రామ్ అధికారి కిరణ్‌కుమార్, ప్రొఫెసర్ శ్రీదేవి, వాలంటర్ కె.విఘ్నేష్‌ను అభినందించారు.

## అనాథలను ఆదుకోవడానికి సహకారం



అనాధ, మానసిక వికలాంగ పిల్లలకు అల్పాహారం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** అనాధ పిల్లలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని చైల్డ్‌గెడెన్స్ సెంటర్‌లో మంగళవారం ఆమె అనాధ, మానసిక వికలాంగ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ పావనియాదవ్ జన్మదినం సందర్భంగా ఆమె వచ్చి అనాధ పిల్లల మధ్య జరుపుకున్నారు. ఈసం దర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. ఈకార్యక్రమంలో జహంగీర్, అస్లాం, యూసుఫ్, ఫయిమ్, విజయ్, నిఖిల్, భాస్కర్ పాల్గొన్నారు.

### ఎన్ఎఫ్‌సీనగర్‌లో రోడ్డు ఆక్రమించే ప్రయత్నాలపై ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని హెచ్‌యుడిఏ వెంచర్‌లో రోడ్డును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్లాట్లయాజమానులు హనుమయ్య, వై.శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్ తదితరులు కోరారు. సర్వేనంబర్ 237 లో గతంలో ఎన్ఎఫ్‌సీ హౌసింగ్ సొసైటీ పేరుతో హుడా లేఔట్ చేశారని ఈవెంచర్‌కు తూర్పున ఉన్న కోదండరామచంద్రస్వామి దేవస్థానం వద్ద పక్కన ఉన్న సర్వేనంబర్ 236 భూమి యాజమానులు రోడ్డును ఆక్రమించేందుకు జేసీబీతో చదును చేస్తున్నారని తెలిపారు. ఎన్ఎఫ్‌సీ నగర్ వెంచర్‌లోని 117 నుంచి 126 వరకు ఉన్న తూర్పు వైపు రోడ్డుకు గోడ నిర్మాణం చేసి ఆక్రమించుకుంటున్నారని దీనిపై గతంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొన్నారు. 15 సంవత్సరాల క్రితం ఇక్కడ తాము స్థలాలు కొనుగోలు చేశామని కింద ఉన్న 236 సర్వేనంబర్ యాజమానులు గుట్టను తవ్వుతూ రోడ్డును ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో అధికారులు అడ్డుకున్నప్పటికి ఆక్రమణదారులు తిరిగి జేసిబితో తవ్వకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా అవసరాలకు కేటాయించిన రోడ్డును కబ్జా చేస్తుండటంతో వెంచర్‌లో తూర్పు రోడ్డు కల్గిన ప్లాట్ల యాజమానులకు నష్టం జరుగుతుందని అధికారులు విచారణ జరిపి రోడ్డును పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముగ్గుల పోటీలు నిర్వహించటం అభినందనీయం : వైస్ ఎంపిపి రాజేష్ పటేల్

**కొందుర్గు, జనవరి 10, (ప్రభాతవార్త) :** సంక్రాంతి పండుగకు ముందు మహిళలను ఉత్తేజ పర్చటం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించటం అభినందనీయని వైఎస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అన్నారు. మంగళవార స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ్మా స్వామి దేవాలయం ప్రాంగణంలో పంచాయతీ సభ్యులు జిగ్గమొల్ల మంజుల, సిరాయల, ఎంపీటీసీ దేవమ్మ, పాఠశాల చైర్మన్ రమాదేవిలు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో 60 మంది మహిళలు, పిల్లలు పాల్గొన్నారని, అందులో ఒదటి బహుమతి ఇసారి మాధవి, రెండో బహుమతి కె.శిరిష, 3వ బహుతులను టి.హర్షిత, జె.సంధ్యలు దక్కించుకున్నారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పారితోషకంగా స్థానిక జీఎం పటేల్ ఫిల్లింగ్ స్టేషన్ వారు బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ప్రధానోపాధ్యారాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉషశ్రీ, శివలింగమ్మలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ లాల్య, దేవాలయం చైర్మన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు..



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ తదితరుల

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి

-కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులకు,అధికారులకు జరిగిన అవగాహన సదస్సు

-18న రెండవ విడత కంటి వెలుగు ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 10, ప్రభాతవార్త**

ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లాలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ప్రారంభిస్తున్నందున ప్రజాప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు కంటి వెలుగుపై అవగాహన సదస్సును మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రజల శ్రేయస్సు కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గతంలో ప్రభుత్వం నిర్వహించి దేశంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు.ప్రజలు కంటి సమస్యలతో బాదపడకుండ ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం 250కోట్ల రూపాయలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు కూడ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో వంద శాతం పూర్తి చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉండి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. లక్షలాది మందికి కంటి పరీక్షలు,అవసరమైన వారికి కళ్ల అద్దాల పంపిణీ కూడ జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగ శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు చేయటం జరుగుతుందన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లలేని ప్రజలకు కంటి వెలుగు శిబిరాలు దోహదపడనున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ప్రజలను భాగస్వాములను చేయాలని పేదల కోసం సిఎం కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు పథకం ప్రజలకు వరం లాంటిదన్నారు. మండలాల్లో ఎంపిడిఓలు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. ఎంపిడిఓలు ముందస్తు ప్రణాళికలు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో,పట్టణాల్లో నిర్వహించే కంటి వెలుగు శిబిరాలకు వృద్ధులు, దివ్యాంగులు రాలేరని, వీరి కోసం రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. రాలేని వారికి ఇళ్లవద్దకు వెళ్లి కంటి పరీక్షలు వైద్యులు చేయాలన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని కంటి వెలుగును తీసుకుని అమలు చేస్తుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని విస్తృతంగ ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజల కంటి చూపు కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని సిఎం చేపడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ కంటి వెలుగుకు సంబంధించి 27,51,810మందిని గుర్తించామని, వీరందరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కంటి వెలుగు నిర్వాహణకు 480 ప్రాంతాల్లో నిర్వహించటానికి 79బృందాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో వందశాతం అమలు చేయటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. దీనిలో నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. డిఎంఎఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్ కంటి వెలుగు నిర్వాహణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించారు. దీనిలో కంటి వెలుగు బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దయాకర్‌రెడ్డి, జడ్పీటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్‌సభ్యులు, కమిషనర్లు, మండలాల ఎంపిడిఓలు, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కంటి వెలుగు అవగాహన సదస్సులో కంటి వెలుగు బ్రోచర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్,అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు

# అలియాబాద్ చౌరస్తా నుంచి మెడిసిటీ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

-పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి

-5కోట్ల రూపాయలతో రోడ్డు పనులకు ముహూర్తం

-త్వరలో ప్రజలకు చేరువలో మెడిసిటీ హాస్పిటల్

-శిలాఫలకం ఏర్పాటుపై అభ్యంతరం..? నిరసన..



.అలియాబాద్ చౌరస్తా నుంచి (చెరువు పక్క నుంచి) మెడిసిటీ వరకు బిటి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జడ్పీచైర్మన్, జడ్పీటిసి, మున్సిపల్ చైర్మన్,సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, తదితరులు

**శామీర్‌పేట, జనవరి 10, ప్రభాతవార్త**

వివిధ గ్రామాల ప్రజలకు మెడిసిటీ హాస్పిటల్ అందుబాటులో ఉండటానికి 5 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా-మజీద్‌పూర్,మెడిసిటీ హాస్పిటల్ వరకు రోడ్డు నిర్మాణంకు మంత్రి శంకుస్థాపన చేశారు. మజీద్‌పూర్ గ్రామ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే రోడ్ల నిర్మాణాలు, అభివృద్ధి గణనీయంగ జరిగినట్లు పేర్కొన్నారు. 2004నుంచి ఉన్న ఈ రోడ్డు సమస్యను పరిష్కరించటానికి అలియాబాద్ చౌరస్తా నుంచి మెడిసిటీ హాస్పిటల్ వరకు 2.5కిలోమీటర్ల దూరం పాటు 5కోట్ల రూపాయలతో రోడ్డు ఏర్పాటుకు చేస్తున్నామని అన్నారు. దీంతో ప్రజలకు ఆరోగ్య సేవలు పొందటానికి అవకాశం కలుగుతుందన్నారు. ఫారెస్ట్ భూమి సమస్య ఉంటే అటవీ శాఖకు కోటిన్నర రూపాయలు ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాష్ట్రం రోడ్లతో పాటు ఐటి రంగం కూడ ఘననీయంగ అభివృద్ధి చెంది తెలంగాణ (హైదరాబాద్) దేశంలోనే గుర్తింపును సాధించిందన్నారు. జిల్లాలోని మున్సిపాల్టీలకు, గ్రామపంచాయతీలకు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ ఈ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో జిల్లాలో పలు చోట్ల రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మెడిసిటీకి వెళ్లటానికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తి జరిగితే ప్రజలకు అందుబాటులోకి రానుందని అన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుకు మంత్రి మల్లారెడ్డి నిధులు మంజూరు చేయించినందుకు మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మజీద్‌పూర్ సర్పంచులు ఎస్.మోహన్‌రెడ్డి, సుజాత, భాస్కర్, మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డిలు మంత్రికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు ఎస్.అశోక్‌రెడ్డి, డి.సాయిబాబు,పిఆర్ ఇఇ రాంమోహన్, డిఇ వేణుగోపాల్, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక డైరక్టర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, తూంకుంట టిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎన్.రమేశ్, సతీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, అఫ్జల్‌ఖాన్, చాంద్‌పాష, శ్రీకాంత్‌గౌడ్, పలువురు మజీద్‌పూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**..శిలాఫలకంపై అభ్యంతరం..అలియాబాద్ గ్రామ ప్రజాప్రతినిధుల నిరసన..బైకాయిట్**

అలియాబాద్ చౌరస్తా నుంచి మెడిసిటీ వరకు రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు ఉంటే శంకుస్థాపన శిలాఫలకంపై అలియాబాద్ గ్రామపంచాయతీ పేరు లేకుండ ప్రజాప్రతినిధుల పేర్లు కూడ లేకుండ కేవలం మజీద్‌పూర్ గ్రామపంచాయతీ సర్పంచు పాలకవర్గం ఉండటాన్ని నిరసిస్తూ అలియాబాద్ గ్రామ సర్పంచు జి.కుమార్, ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనకుండ ముందుగ వచ్చి నిరసన వ్యక్తం చేసి వెళ్లిపోయారు. అలియాబాద్ చౌరస్తా రెవెన్యూ పరిధిలో శిలాఫలకం పెట్టి, మజీద్‌పూర్ తో పాటు అలియాబాద్ పేరు కూడ పెట్టాల్సిందని అన్నారు. మజీద్‌పూర్ పేరు పెట్టటంపై అలియాబాద్ ప్రజాప్రతినిధులు అభ్యంతరం తెలిపి బైకాయిట్ చేసి వెళ్లిపోయారు. ఈ నిరసనతో శిలాఫలకంపై పేపర్ స్టిక్కర్‌తో అలియాబాద్ సర్పంచు,పాలకవర్గం,ఎంపిటిసిలు అని అంటించారు. అయినా అలియాబాద్ గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొనకుండానే వెళ్లిపోయారు.

## కూరగాయల కిట్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, జనవరి 10, ప్రభాతవార్త:** సేంద్రియ ఎరువులతో సాగుచేసిన కూరగాయల కిట్‌ను మంగళవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆవిష్కరించారు. మైక్రోబ్యాన్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ కృతిక సహరిక దీక్షిత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, హద్నూర్ గ్రామ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి రాజ్‌కుమార్‌తో కలిసి కూరగాయల కిట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండిన పంటలను తింటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. సేంద్రీయ ఎరువులను పంటల సాగుకు విని యోగిస్తే ప్రజల ఆరోగ్యంతో పాటు భూసారం పెరుగుతుందన్నారు. సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన పంటల్లో దిగుబడి సైతం అధికంగా ఉంటుందని మైక్రోబ్యాన్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ కృతిక సహరిక దీక్షిత్ పేర్కొన్నారు. సేంద్రియ ఎరువుల కోసం 9676366431ను సంప్రదించాలని డైరెక్టర్ కృతిక సహరిక దీక్షిత్ వివరించారు.

## రేజింతల్ సిద్దివినాయక ఆలయానికి పాదయాత్ర

**సంగారెడ్డి, జనవరి 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఎల్గోయి, అతిమ్యాల గ్రామాల నుంచి భక్తులు న్యాల్ కల్ మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయం భూవు శ్రీ సిద్ది వినాయక ఆలయానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మంగళవారం రేజింతల్ ఆలయంలో అంగారకసంకష్టహర చతుర్థి పూజలు నిర్వహిస్తుం డటంతో భక్తులు గణపతిని స్మరిస్తూ ఆలయానికి పాదయాత్ర గా తరలి వెళ్లారు. రేజింతల్ సిద్దివినాయక ఆలయానికి వెళుతూ మార్గమద్యలో న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ గ్రామశివారులోని శ్రీవరసిద్ది వినాయక ఆలయంలో కొనసాగుతున్న జయంతి ఉత్సవాల్లో పాల్గొని దైవాన్ని దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కురుమ సంఘం మండల యువత అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో భక్తులు వినాయకుడిని స్మరిస్తూ పాదయాత్రగా చేరుకుని దైవాన్ని దర్శించుకున్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

**సంగారెడ్డి, జనవరి 10, ప్రభాతవార్త:** రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మంగళవారం జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎంపి డిఓ, వైద్యాధికారులు, ప్రభుత్వశాఖల అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ఈనెల 18 నుంచి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతున్నందున ప్రతిఒక్కరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో క్యాంపులు నిర్వహించే ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్,జిల్లా పరిషత్ సిఇఓ సిహెచ్ ఎల్లయ్య, ఆర్‌డిలో పాల్గొన్నారు.

### వినియోగదారులకు మెరుగైన భద్రతను అందించనుంది

నాగారం జనవరి10,ప్రభాతవార్త : ఎంజి మోటార్ ఇండియా ఉత్తేజం కలిగించే కొత్త సాంకేతికతలు,సర్వోత్కృష్టమైన ఫీచర్లు,సౌకర్యవంతమైన డ్రైవింగ్‌తో కూడిన నెక్స్ట్ జెన్ హెక్టర్‌ను ఆవిష్కరించింది.నెక్స్ట్ జెన్ హెక్టర్ మరింత మెరుగైన భద్రత మరియు డ్రైవింగ్ సౌలభ్యంతో ఆన్ రోడ్ అనుభవాన్ని మరింత మెరుగపరిచే విధం గా రూపుదిద్దుకుంది.ఈ సరికొత్త ఎస్‌యువి,తన అద్భుతమైన వినూత్న ఎక్స్టీరియర్‌తో మరియు మంత్రముగ్దుల్ని చేసే ఇంటీరియర్‌లతో,అభివృద్ధి చేసిన భద్రతా ఫీచర్లు మరియు సొగసైన డిజైన్ అంశాలతో అపూర్వమైన చోదక మరియు విని యోగ అనుభవాన్ని అందిస్తాయి.5,6 మరియు 7 సీటర్ల సమగ్రాకృతిలో ఆఫర్ చేస్తున్న నెక్స్ట్ జెన్ హెక్టర్ వివేచనాత్మకంగా డిజైన్ చేసిన సీటింగ్ ఎంపికలు విలాసంతమైన ఇంటీరియర్స్, విశాలమైన స్థలాన్ని అందిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ ఛబా వెల్లడించారు.

## బడి బయట పిల్లలు పాఠశాలలో చేర్పించిన ఎంఇవో

**సదాశివపేట, జనవరి 10, ప్రభాతవార్త:** పట్టణంలోని సద్దాపూర్ కాలనీలో పోచమ్మ దుర్గేష్(12) తల్లిదండ్రులు మారెప్ప, జయమ్మ కూతురు మల్లేశ్వరి పాఠశాలకు వెళ్లకుండా బస్టాండ్‌లో భిక్షాటన చేస్తున్నట్లు గుర్తించి సిద్దాపూర్ కాలనీ పాఠశాలలో దుర్గేష్‌ను 5వ తరగతిలో మల్లేశ్వరి 3వ తరగతిలో శ్రీశైలంను 1వ తరగతిలో చేర్పించి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్త కాలు, దుస్తులను మండల విద్యాధికారి అంజయ్య అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 6నుండి 14 సంవత్సరాల బాలబాలికలు పాఠశాల ల్లో ఉండాలని విద్యాహక్కు చట్టం కచ్చితంగా అమలుచేస్తామ న్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా చైల్డ్‌లైన్ ప్రతినిధులు, ప్రధానో పాధ్యాయులు సుష్మా స్రవంతి, అశ్వాక్, సిఆర్‌పిలు కల్పన పాల్గొన్నారు.

## బడిలో చేర్పించండి-ఉత్తములుగా తీర్చిదిద్దుతాం

**న్యాల్‌కల్, జనవరి 10, ప్రభాతవార్త:** బడీడు విద్యార్థులు బడికి దూరంగా ఉండకుండా పోషకులు తమ వంతు సహకరించాలని మండల రిసోర్స్ పర్సన్ రవికుమార్,మాణిక్, ప్రధానోపాధ్యాయులు లాలయ్య సూచించారు. మంగళవారం మండలంలోని రేజింతల్ గ్రామంలో బడిమేనేసిన ఇంటివ పట్టున తిరటగాడుతున్న చిన్నారుల ఇండ్లకు చేరుకుని తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పించారు. బడికి దూరంగా ఉంటే భవిష్యత్తు అంధాకారంగా మారుతుందని, విద్యలో భవిష్యత్తు బంగారు బాటలో పయనించే అవకాశం ఉంటుందని, అందుకు బడీడు చిన్నారులను పనులకు పంపకుండా పాఠశాలకే పంపాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోఫియా, సుల్తానా, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో సమగ్ర వృద్ధిని పెంపొందించుకోవడమే లక్ష్యం

శామీర్‌పేట జనవరి10,ప్రభాతవార్త : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు తెలంగాణలో ఐదు శాఖలతో తన విస్తరణను చేపడుతున్నట్లు ప్రకటించింది.తన విస్తరణలో భాగంగా,ఈ నెలలో మాదాపూర్ ,కూకట్‌పల్లి,ఏఎస్‌రావు నగర్, సికింద్రాబాద్‌లలో బ్యాంకు తన మొదటి నాలుగు నూతన శాఖలను ప్రారంభించనుంది.బ్యాంకుకు 25 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో బ్యాంకు తన ఉనికిని కలిగి ఉండగా దేశవ్యాప్తంగా శాఖలతో 71 లక్షల మంది వినియోగదారులకు సేవలు అందిస్తోంది.ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సమగ్ర శ్రేణి బ్యాంకింగ్ ఉత్పత్తులు సేవల ద్వారా తెలంగాణలో సమగ్ర వృద్ధిని పెంపొందించుకునేందుకు కట్టుబడి ఉంది,మాస్ మార్కెట్ బ్యాంకుగా,ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు డిజిటల్ బ్యాంకింగ్ మరియు విభిన్న ఆదాయ మార్గాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన మరియు విభిన్నమైన కస్టమర్ బేస్‌ను నిర్మించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## మున్సిపల్ భవన నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తాం:ఎమ్మెల్యే

**నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:** నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తిచేస్తామని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తుకారణంగా భవన నిర్మాణపనుల్లో కొంతఆలస్యం జరిగిందన్నారు. త్వరలో పూర్తి చేస్తామన్నారు. 4 కోట్ల నిధులతో మున్సిఫల్ భవన నిర్మాణ పనులు చేపట్టామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భోగ చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి,కాంట్రాక్టర్ సుదర్శన్‌రావు, ఏఎంసి డైరక్టర్ సాగర్, నాయకులు నాగేశ్, ఆంజనేయులు గౌడ్, జగదీశ్వర్, మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

- కేశంపేట ఎంపీపీ రవియాదవ్



క్రికెట్ లీగ్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్.

**కొందుర్గు, జనవరి 10, (ప్రభాతవార్త) :** క్రీడల్లో పాల్గొన్న యువకులు గెలుపుఓటములను సమానంగా తీసుకోవాలని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో కొందుర్గు ప్రిమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు చిన్నరాజ్‌గౌడ్, నాయకులు రామకృష్ణ, లక్ష్మీనర్సింహ్మాగౌడ్, కారుకొండ యాదగిరి, జగదీశ్వర్‌గౌడ్, మచ్చేందర్‌గౌడ్, బొజగారి శ్రీను,గూడ్సి సచిన్,దయ్యాల శ్రీశైలం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లి వెంకటేష్‌కు జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న మల్లి వెంకటేష్

**షాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** మలిదశ ఉద్యమకారుడు, అంబేద్కర్, పూలే ఆశయాలకు అగుగుణంగా ముందుకు సాగుతున్న నాగర్‌కుంట గ్రామానికి చెందిన మల్లి వెంకటేష్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు దక్కింది. మంగళవారం నగరంలో బహుజన సాహితి ఆకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు



సిపిఐ సభ్యతం తీసుకుంటున్న సభ్యులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 10,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చెన్నారెడ్డిగూడలో మంగళవారం సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతం పోరాటం చేసేది సిపిఐ అన్నారు. ప్రతి ఒక్కరు సిపిఐ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, చెన్నయ్య, మంజుల, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## బెల్టు దుకాణాలపై కలెక్టర్‌కు ఎంపిపి,జడ్పిటిసి ఫిర్యాదు



అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మేడ్చల్ ఎంపిపి రజిత. జడ్పిటిసి శైలజ

**మేడ్చల్, జనవరి 10. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో బెల్లు షాపులను తొలగించాలని కోరుతూ మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయందరెడ్డిలు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. మండలంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్టు దుకాణాలతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, వాటి వల్ల గ్రామాల్లో ప్రశాంతత కొతరవడుతున్నదని ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు ద్విచక్ర వాహనాల వేలం

**మేడ్చల్, జనవరి 10. ప్రభాతవార్త :** మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జగన్‌మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్టేషన్‌లో ఉదయం 11 గంటలకు హోండా ఆక్టీవ, హీరో హోండా పాషన్ ప్రో ద్విచక్ర వాహనాలను రంగారెడ్డి జిల్లా డిప్యూటి కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో వేలం వేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు ప్రవేశ రుసుముగా రూ 5 వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## కొనసాగుతున్న మరకత మల్లికార్జునస్వామి జాతర

**నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని శ్రీ కేతకీ భ్రమరాంబిక సహిత మరకత మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు నర్సాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు ఘనంగా కొసాగుతున్నాయి. శ్రీ మల్లికార్జునస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాల్లో బాగంగా మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం అనంతరం నాగవెళ్ళి కార్యక్రమాన్ని యాదవ సంఘం సభ్యులు మహిళలు భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉండి ఘనంగా నాగవెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు నాగవెళ్ళి కార్యక్రమాన్ని ఒగ్గు కథ రూపంలో వినిపించగా పలువురిని ఆకట్టుకుంది.ఈమేరకు ఈజాతర ఉత్సవా ల్లో పలువురు ప్రముఖులు శ్రీ మల్లిఖార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈపూజా కార్యక్రమాలు ఆలయపూజారి.వేద పండితులు హరి ప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్యన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వమించారు.

**PUBLIC NOTICE**

Notice is given on behalf of my client **Sri. A. Pandu Goud S/o Late A.** R/o H.No.2-9, Pullimamidi Village, Kandukoor Mandal, Ranga Reddy District, entered into an agreement of sale to purchase open plot admeasuring about 627 Sq.Yards, in Sy.No.204, 222, 261, 263 & 264, situated at Thumaloor Revenue Village, Maheshwaram Mandal, R.R. District, Bounded by: East: Plot No.382, West: 40 Ft Wide Road, South: 50 Ft Wide Road, North: Plot No.395, from its original owner that ie, Smt. Sulochana Suvarna W/o R.G. Ganapathi, H.No.2-2-1109/51/B, Ganga Bowli, Ambarpet, Hyderabad. And paid earnest amounts towards advance and part of sale consideration.

My client hereby informed to the general public and all concerned any person(s) having any claim in respect of the above referred Property of part thereof by way of sale exchange, mortgage, gift, Maintenance inheritance, possession, lease, tenancy, License hypothecation transfer of title or beneficial interest under any trust right of prescription or pre-emption or under any Agreement or any decree order or Award or otherwise claiming. Howsoever, are hereby requested to make the same known in writing Together with supporting documents to the undersigned, with a period of 14 days from this notice failing which the Claim of such person(s) will deemed to have been waived and/or abandoned.

**Sd/- E. SHIVAKUMAR**
**Advocate**
Office: at Muthoot Finance, Opp: Grampanchayath Complex, Thukkuguda, Maheshwaram (M), R.R. District. **Cell: 9948218122**

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**తలకొండపల్లి జనవరి10,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామానికి చెందిన బుషమోని మహేశ్వరి,నిరంజన్‌కి ముఖ్యమంత్రిసహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 11వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కును శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యుడు మూజీబుర్ రహేమాన్,రాములు,దస్తగిరి,వెంకటయ్య,సత్యం గౌడ్, శ్రీశైలం, ఫ్రీను,పరంజ్యోతి,చెన్నకేశవులు,సుల్తాన్,బాల్ చెన్నయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అమరాయి చెరువును పరిశీలించిన అధికారులు



**తలకొండపల్లి జనవరి10,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలోని అమరాయి చెరువు ఇటీవల వర్షాలకు పూర్తిగా ధ్వంసమైయింది.చెరువుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ చీపునుంతల గ్రామస్తులు ,స్థానిక నాయకులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కోరారు.దీంతో మంగళవారం ఎమ్మెల్యే సూచన మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఈఈ శ్రీకాంత్ బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి అమరాయి చెరువును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ షర్మిల ,ఎఈ రమేష్ నాయక్,సర్పంచ్ రఘుపతి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారోత్తం రెడ్డి,నాయకులు జనార్ధన్ రెడ్డి,వెంకటయ్య,బాల కుమార్ గౌడ్,పర్వతాలు యాదవ్, తిరుపతి రెడ్డి,మల్లేష్ గౌడ్,యాదిలాల్,గుమ్మడి రాజు,కృష్ణ,శ్రీశైలం గౌడ్,పెంటయ్య,రాజు,రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

### జంగారెడ్డిపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడిగా చెన్నం శెట్టి మనోహర్

**తలకొండపల్లి జనవరి10,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో బిజెపి బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా చెన్నంశెట్టి మనోహర్ ప్రధాన కార్యదర్శిగా ఉప్పు రామకృష్ణ,ఉపాధ్యక్షుడిగా పుల్లారెడ్డి,వీరేష్ మీసాల అల్లాజీ ,కార్యదర్శులుగా ఉప్పు శ్రీను మీసాల మదు కార్యవర్గ సభ్యులు ఉప్పు యాదగిరి ,మీసాల శ్రీకాంత్ ,బోమ్మనమోని ప్రశాంత్ ఉప్పునందు పబ్బతి దేవేందర్ పబ్బతి శ్రీకాంత్,విష్ణు మద్ది మస్తాన్,తిర్మాని నరేందర్ గౌడ్,వసునూరి శ్యామ్ బొమ్మనమోని మనోహర్ తిర్మని సాయిరాం గౌడ్,తిర్మాని ప్రశాంత్ మీసాల శ్రీను,మీసాల మహేష్,గుండ్రాతి వంశీగౌడ్,చిట్ట మహేష్ వాటం శ్రీశైలం,మీసాల ప్రశాంత్ ,మీసాల లింగం,మీసాల శివలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం అదనపు రాష్ట్ర కార్యదర్శి నిలకంటి పాండు పాల్గొని బిజెపి బలోపేతం చేయాలని కల్వకురినత నియోజకవర్గంలో ఆచారన్న గెలుపు కోసం ప్రతి ఒక కార్యకర్తల సైనికుడిలాగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శక్తికేంద్ర ఇన్‌చార్జీ దుగ్గపూరం కుమార్, జంగారెడ్డిపల్లి ఉప సర్పంచ్ చంద్రమౌళి,ఉప్పు మన్యం మద్దిబాబు, బిజెపి నాయకులు,పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట్ ప్రీమియర్ లీగ్ సిజన్ 2 ప్రారంభం



**తలకొండపల్లి జనవరి10,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామపంచాయతీలో ప్రీమియర్ లీగ్ సీజన్ =2లో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అదే విధంగా క్రీడాకారులకు టి షర్ట్స్ క్రికెట్ కిట్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....యువత అన్ని రంగాలలో ముందుకు సాగాలని అదే విధంగా యువత చేసే సేవా కార్యక్రమాలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎప్పుడు మీ ముందే ఉంటాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రమేష్,ఉప సర్పంచ్ రవి,వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు తిరుపతి రెడ్డి,వెంకటయ్య,దశరథం,విజయ్,గ్రామ యువకులు మహే ష్, ప్రకాష్,శివశంకర్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**రైతులకు క్రాఫ్‌లోన్ ఇచ్చిన డిసిసిబి డైరెక్టర్**



ఎస్‌బి పల్లి రైతులకు క్రాఫ్ లోను బ్యాంకు రుణాలు చెక్కును అందజేస్తున్న మంజులారెడ్డి

**నందిగామ జనవరి10,ప్రభాతవార్త :**

రైతు,జన బాంధవుడు ,సిఎం కెసిఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని ,సంక్షేమాభివృద్ధిలో భాగంగా డిసిసిబి బ్యాంకు ద్వారా రైతు పెట్టుబడి ఖర్చుల కోసం క్రాఫ్‌లోను ఇస్తూ రైతులకు చేయూతనందిస్తుందని డిసిసిబి డైరెక్టర్,మేకగూడ సింగిల్ విండో చైర్మన్ కంకంటి మంజులారెడ్డి అన్నారు.నందిగామ మండలం మేకగూడ డిసిసిబి బ్యాంకు ద్వారా శేరిగూడ బద్రాయపల్లి గ్రామానికి చెందిన రైతులు ఎమ్మె నర్సింహ్మా,ఎమ్మె కవితలకు ఒక్కోక్కరికి రూ.1లక్షా 60వేలు చెక్కులను అందజేశారు.చిన్న,సన్నకారు రైతులు బ్యాంకు ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగి జీవితాలను వెలిగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేకగూడ ఎంపిటిసి రమావత్ రాజు నాయక్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,బ్యాంక్ సిఈఓ వినయ్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య,వెంకటేష్ యాదవ్,బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**-నందిగామ వద్ద స్వాగతం పలికిన మండల ఇంచార్జీ**

**నందిగామ జనవరి10,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకై బెంగుళూరులో బుధవారం ఎమ్మార్పిఎస్ జాతీయ అధినేత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరగనున్న ఎమ్మార్పిఎస్ జాతీయ మహాసభకు నందిగామ మండలంలోని ఎమ్మార్పిఎస్ నాయకులు ,కార్యకర్తలు,ఎంఎస్‌పి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.హైదరాబాద్, శంషాబాద్, మహేశ్వరం మండలాల నుండి బెంగుళూరు వెళ్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులను 44వ బైపాస్ జాతీయ రహదారిపై నందిగామ వద్ద ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ పెంటనోళ్ల రవికుమార్ మాదిగ ఘన స్వాగతం పలికారు..ఎమ్మార్పిఎస్ జిందాబాద్...మంద కృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నాయకులు నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.తరలివెళ్లినవారిలో ఎఎస్‌పి పార్టీ జిల్లా కో ఇంచార్జీ బక్కని రవి మాదిగ,జిల్లా కో కన్వీనరగ్ సురేష్ మాదిగ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ ఎర్ర నవీన్ మాదిగ,మహేశ్వరం మండల అధ్యక్షుడు పి.శేఖర్ మాదిగ,కొత్తూరు మండల ఉపాధ్యక్షుడు గడ్డం జంగయ్య మాదిగ,నరసింహ మాదిగలు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

# మండలంలో డాక్టర్ల దుమ్మా కొట్టడంపై డిఎంహెచ్‌ఓపై ఎమ్మెల్యే ఆగ్రహం

**-అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచన**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**తలకొండపల్లి జనవరి10,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మండల కేంద్రంలోని పిహెచ్‌సి సెంటర్‌ను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్ పోస్టులు ఉన్నప్పటికి ఒక్కరు కూడా డ్యూటీకి హాజరు కాకపోవడంతో జిల్లా డిఎంహెచ్ఓపై ఆగ్రహం వ్యక్తపరిచారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక పరిశీలించి పని విదానం రోగుల స్థితిగతులను అడిగి తెలుసుకున్న మంగళవారం డాక్టర్ లేరని జిల్లా సమావేశాలు ఉందని ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం చెప్పడంతో వెంటనే డిఎంహెచ్‌ఒకు ఫోన్‌లో సంప్రదించి సమావేశంపై ఆరా తీశారు.జిల్లా కేంద్రంలో ఎలాంటి సమావేశం లేనందున డాక్టర్ తప్పుడు సమాచారం చెప్పడం పట్ల డిఎంహెచ్‌ఓపై ఫోన్‌లో ఆగ్రహం వ్యక్తం పరిచారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలని ఆయన సూచించారు.మండల కేంద్రంలో డాక్టర్ లేకపోవడం పట్ల ప్రజలు ఇబ్బందులు గురవుతారని జిల్లా సమావేశాలు ఉందంటూ తప్పుడు సమాచారంతో విధులకు హాజరు కావడంలేదని ఆయన అన్నారు.అక్కడినుంచి అధికారులతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.తహసీల్దార్ కార్యాలయంలో రోడ్డు లేక ఇబ్బంది గురవుతున్నారని సిసి రోడునడ నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూ చేస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణకి తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించారు.విద్యార్థులకు అందజేస్తున్న భోజన వివరాలు పుస్తకాలు బట్టలు అందుతున్న వివరాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి అందజేశారు.ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని చదువులో రాణించి మండలానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు.అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయి బ్రహ్మణులకు ఉచిత విద్యుతును అందించే పథకాన్ని వర్తింపచేయాలని ఆయనకు డిమాండ్‌తో కూడిన వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,రైతు నాయకులు నరసింహ,తహసీల్దార్ కృష్ణ,ఎంపిడిఓ శ్రీకాంత్,ఎఈలు విద్యాసాగర్ ,సర్వేయర్ యాదయ్య,సర్పంచ్‌లు జయమ్మ వెంకటయ్య,ఈశ్వర్ నాయక్,చంద్రయ్య ,హైమావతి రమేష్,ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,నాయకులు దస్తగిరి,డిల్లి కృష్ణయ్య, జనార్ధన్ రెడినడ,నరోతినత రెడ్డి,తిరుపతి,సజ్జుపాష,పెరుమాళ్ల అంజయ్య, బాల కుమార్,జగన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఏకాగ్రతతోనే విజయం సాధ్యం

**-విద్యార్థులకు సిఐ జాల ఉపేందర్ సూచన**



విద్యార్థులకు పత్రాలను అందజేస్తున్న జాల ఉపేందర్, పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, జనవరి10, ప్రభాతవార్త:**

విద్యార్థులు తరగతి గదిలో ఏకాగ్రతతో విద్యనభ్యసిస్తే తప్పకుండా విజయం సాధించగలరని ఆమనగల్లు సిఐ జాల ఉపేందర్ అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని క్రమశిక్షణకు అంకితభావం తోడైతే అనుకున్న ఆశయాన్ని సాధించవచ్చన్నారు. ఆమనగల్లు పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో మంగళవారం జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చూచిరాత పోటి పరీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిఐ జాల ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల, తలకొండపల్లి మండలాలకు చెందిన 6నుండి 10వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. దాదాపు 450 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. అంతకు ముందు కార్యక్రమాన్ని ఫౌండేషన్ సభ్యులతో కలిసి సిఐ జాల ఉపేందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఏరంగానికైె మూల ప్రధానం విద్యరంగమని, విద్య లేకపోతే ఏరంగంలో మనుగడ సాధించలేమని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుండే చదవులపై ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత చదవులు చదవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న మహనీయుల మాటలను ప్రతి విద్యార్థి సాధించాలన్నారు. సన్మార్గంలో పయనించి సమాజంలో కీర్తిప్రతిష్టతలు పెంపొందించుకోవాలని సూచించారు. కాగా జ్ఞాన వాహని ఫౌండేషన్ విద్యార్థులకు గత నాల్గు సంవత్సరాలుగా చూచిరాత పరీక్షలు నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికితీస్తుంది. అలాగే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తుంది. విద్యార్థులకు వినూత్న కార్యక్రమం నిర్వహించడంతో సిఐ జాల ఉపేందర్ జ్ఞాన వాహిని ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి తల్లోజు లలితవెంకటయ్య, అధ్యక్షులు డాక్టర్ బి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శిరందాసు జగదీశ్వర్, కోశాధికారి జూలూరి రవి, ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, సభ్యులు రంగారావు, బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, కాడిగె సత్యం, రామకృష్ణ, యాదగిరి, నరసింహ్మా, సతీష్, రామనాథం, విడియాల ప్రసాద్, సాయిబాబా, లక్ష్మినారాయణ, వీరబొమ్మ బిక్షపతి, గుర్రం సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# సబ్సిడీ బియ్యాన్ని కేంద్రం తగ్గించడాన్ని నిరసిస్తూ వ్యకాస ఆధ్వర్యంలో ధర్నా

**యాచారం, జనవరి 10 ప్రభాతవార్త**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సబ్సిడీ బియ్యాన్ని ఒక కెజి తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ధర్నా చేసి తహసీల్దార్ సుచరితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య మాట్లాడుతూ నిరంతరం పేదల సంక్షేమం కోసం పనిచేస్తూ వస్తున్న బిజెపి ప్రభుత్వం లక్షలాది నిరుపేదలు, వృద్దులు ఏ దిక్కు లేని వారు వలస కార్మికులు పేద కుటుంబాల ఆకలి తీరుస్తున్న సబ్సిడీ బియ్యాన్ని ఒక కెజి తగ్గించడం అంటేనే పేదల మీద ఎంత ప్రేమ ఉన్నదో దీని బట్టే అర్థమవుతుందని వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో పనులు కోల్పోయి తిండి లేక ఆకలి కేకలతో అలమటిస్తున్న వారికి కడుపు నింపి ప్రాణాలు నిలబెట్టిన సబ్సిడీ బియ్యాన్ని తీయడం దుర్మార్గమన్నారు. కార్పోరేట్ శక్తుల కొమ్ములు కాస్తున్న బిజెపి ప్రభుత్వం భవిష్యత్‌లో మొత్తం సబ్సిడీని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగానే కెజి బియ్యాన్ని తగ్గించి ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకుని రేషన్ కార్డులేని కుటుంబాలకు ధరఖాస్తు చేసుకోవడానికి మీ సేవలో వెసులుబాటు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు కె. శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, శివ, ఫౌల్, జంగయ్య, కటమోని నర్సింహ, ప్రభు, శంకరయ్య, జంగచారి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వ్యకాస నాయకులు

## కంటి వెలుగుపై సర్పంచ్ వినూత్న ప్రచారం



మైక్ చేతబట్టి ప్రచారం చేస్తున్న సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్

**ఆమనగల్లు, జనవరి10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై సర్పంచ్ వినూత్న ప్రచారం చేపట్టారు. స్వయంగా మైక్ చేతపట్టి ఇంటింటికి తిరుగుతూ కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని కొత్తకుంటతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ తన పాలకవర్గంతో కలిసి మంగళవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రచారం చేపట్టారు. పంచాయతి పరిధిలోని కొత్తకుంటతండా, మంగళికుంటతండా, బాపర్లబోడు తండా, గాంధినగర్ గ్రామంలో పర్యటించి పాలకవర్గం ఉపసర్పంచ్ జాన్య, వార్డు సభ్యులు కేతావత్ సురేశ్, కేతావత్ లాల్య, హంగి, లక్ష్మి, మారం మహేందర్, సెక్రటరి దేవేందర్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. స్వయంగా మైక్ చేతబట్టి ప్రచారం చేయడంతో ప్రజలు ఆసక్తిగా కనబర్చారు. అనంతరం ప్రజలతో గ్రామసభ నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా ప్రభుత్వ కార్యక్రమాల బాధ్యతను సిబ్బందిపై వేసి కాలయాపన చేస్తున్న నేటి తరుణంలో విద్యావంతురాలైన కొత్తకుంటతండా సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ స్వయంగా మైక్ చేతబట్టి పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాలలో తిరుగుతూ ప్రభుత్వ ప్రచారం చేయడం ప్రజల మెప్పును పొందింది.

## లింగారెడ్డి సోదరులకు మంత్రి సబితాఇంద్రారెడ్డి పరామర్శ

**శంకర్‌పల్లి, జనవరి 10, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మండలం ఎల్వర్తి గ్రామానికి చెందిన మాజీ సొసైటి చైర్మెన్ లింగారెడ్డి మాతృమూర్తి స్వర్గీయ లక్ష్మమ్మ మృతి పట్ల విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఎల్వర్తి గ్రామంలో వారి ఇంటికి చేరుకుని మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి సోదరులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మెన్ బద్ధం శశిదర్‌రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.



లింగారెడ్డి సోదరులను పరామర్శిస్తున్న మంత్రి

## గడ్డమల్లయ్యగూడలో కృషి విజ్ఞాన కేంద్రం క్షేత్ర ప్రదర్శన



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ అచ్చన జంగయ్య

**యాచారం, జనవరి 10 ప్రభాతవార్త**

కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గడ్డమల్లయ్యగూడలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది వివిధ రాష్ట్రాల బ్యాంకు ఆఫీసర్లు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, క్రీడా శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. క్షేత్ర ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన ఫారమ్ పాండ్, కూరగాయల తోపులు, పశువులను, పశువుల దాణా తయారీ, వ్యవసాయ పనిముట్ల క్షేత్ర, వివిధ రైతుల అనుభవాలను ఈ సందర్భంగా తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ అచ్చన జంగయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాస్త్రవేత్తలు విజయ్‌కుమార్, సుధీర్, శ్రీకృష్ణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హోంమంత్రి పర్యటన

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 10,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్‌లో నూతనంగ ఏర్పాటు చేసిన కాటన్ మిల్ ప్రారంబోత్సవానికి బుదవారం రాష్ట్ర హోం మంత్రి మహిముద్‌ఆలీ హజరవుతున్న నిర్వహకులు మచ్చ సుధాకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామా ల ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 10,(ప్రభాతవార్త):**

మండలంలోని చౌదరిగూడ గ్రామానికి చెందిన తొకల అంజనేయులు కాడెద్దు విద్యుత్ షాక్‌తో మంగళవారం మృతి చెందింది. వ్యవసాయ పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు షాక్‌కు గురై మృతి చెందింది. ఎద్దు విలువ దాదాపు రూ.50వేలు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు.

## నందిగామలో ముస్తాబవుతున్న వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి

**-ఈనెల 30 నుండి ఫిబ్రవరి3 వరకు వేడుకలు**

**-విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరం**



నందిగామలో కొత్తగా నిర్మించిన శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ప్రారంభానికి సిద్ధమవుతున్న దృశ్యం

**నందిగామ జనవరి10, ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.మండల విశ్వబ్రాహ్మణ సంఘం నేతృత్వంలో ఈ నెల 30వ తేది నుండి ఫిబ్రవరి 3 వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరం చేశారు.కుల,మత,వర్ణ,వర్గ వ్యవస్థలను ఖండించి సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటి,కలుయుగ దైవంగా ,అవతార మూర్తిగా వెలుగొందుతున్న వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నందిగామ పాత జాతీయ రహదారి పక్కన దాతల ప్రజలందరి సహాయ సహకారంతో నిర్మితమై చరిత్రకు నాంది పలికింది.కొలిచే భక్తుల కొంగు బంగారమై విల్లసిల్లబోతుంది.అంధకార ప్రపంచానికి వెలుగుబాట చూపడానికి వచ్చిన మహాజ్ఞాని,భూత,వర్తమాన,భవిష్యత్తులను మానవాళికి తెలిపిన కాలజ్ఞాని నరశీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విశ్వబ్రాహ్మణ సంఘం ఆహ్వానం పలుకుతున్నారు.

## గూడూర్‌లో బిజెపి నూతన కమిటీ ఎన్నిక



నూతన బీజేపీ కమిటీ సభ్యులు

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని గూడూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన బీజేపీ పార్టీ గ్రామ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈకమిటీలో శక్తి కేంద్రం ఇంచార్జ్‌గా శివలింగం, బీజేవైఎం కొత్తూర్ జీఎస్‌గా పోచయ్య, ఎస్సీ యువమోర్చా ఇంచార్జ్‌గా రాఘవేందర్‌ముదిరాజ్, బీజేవైఎం అధ్యక్షుడుగా మహేష్‌ముదిరాజ్, సందీప్, గ్రామ అధ్యక్షుడుగా కంచ శేఖర్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా కుమ్మరి మహేష్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, రమేష్ సోషల్ మీడియా కన్వీనర్‌గా సాయి ముదిరాజ్, సభ్యులుగా రాఘవేందర్‌గౌడ్, మహేష్‌ముదిరాజ్, రాఘవేందర్ పటేల్ కుమార్ తదితరులు ఎంపికవడంతో వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నూతనంగా ఎన్నికైన తాము కష్టపడి పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీని పటిషటం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, వడ్ల అభిలాష్, గట్టు రాజేష్, సి. హెచ్. వెంకటేష్, జగదీష్‌ముదిరాజ్, నవీన్‌ముదిరాజ్, మహేందర్‌ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ఛలో బెంగళూర్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభ



ఛలో బెంగళూర్ సభకు బయలు దేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :**

ఛలో బెంగుళూర్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.మంగళవారం బెంగళూర్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ పార్టీ జాతీయ మహాసభల్లో పాల్గొనడానికి ఎమ్మార్పీఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ కొత్తూర్ మండల ఇంచార్జ్ పెంటనోళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా వారితో పాటు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కోకన్వీనర్ సురేష్‌మాధిగ, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మార్పీఎస్ ఎర్ర నవీన్‌మాదిగ, మహేశ్వరం మండల అధ్యక్షుడు శేఖర్ మాదిగ, కొత్తూర్ మండల ఉపాధ్యక్షుడు గడ్డం జంగయ్యమాదిగ, నరసింహ్మా మాదిగలు ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు బెంగళూర్ బయలుదేరి వెళ్లారు.

## మండల ఉప వైద్య కార్యాలయాన్ని సందర్శన

**-18 నుండి విస్తృతంగా కంటి వెలుగు కార్యక్రమం**

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్ రావు**

**మొయినాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల ఉప వైద్య కార్యాలయాన్ని మంగళవారం ఉప వైద్య అధికారి, డా. దామోదర్ అధ్యక్షతన రివ్యూమీటింగ్ ఏర్పాటుచేయడం జరిగింది, ఈ సందర్భంగా నేషన్ క్వాలిటీ కంట్రోల్ అసూరెన్స్ స్టాండర్డ్స్ సంస్థ మండల ఉప వైద్య కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది, రివ్యూలో భాగంగా ఇమ్యూనైజేషన్, మరియు ఇతర ఇతర రెగ్యులర్ ఇమ్యూనైజేషన్, కంటి వెలుగు, మిగితా జాతీయ కార్యాక్రమాల పై సమీక్ష నిర్వహించడం జరిగింది, అలాగే కొన్ని సలహాలు సూచనలు, ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి వైద్యాదికారులు, సూపరైజర్లు, ఏఎన్ఎంలు హాజరయ్యారు, ముఖ్య అతిధిగా జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వరావు హజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18వ తేది నుండి విస్తృతస్థాయిలో కంటి వెలుగు క్యాంపులు నిర్వహించడం జరుగుతందని తెలియజేశారు, అదేవిధంగా సమీక్షా నిర్వహించారు, కంటి వెలుగు లాంటి మంచి కార్యాక్రమాన్ని ప్రతి ఒక్కరు తప్పకుండా 18 సంవత్సరాల పై బడినవారు, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ రావు, డా. వాణి మెడికల్ ఆఫీసర్‌లు సిఎచ్‌వో నర్సింగ్‌రావు, పిఎచ్‌సి సూపర్‌వైజర్లు, ఆరోగ్య మరియు ఆశా కార్యాకర్తలు పాల్గొన్నారు,

## లింగం గౌడ్ విగ్రహాన్ని తొలగించొద్దు

**మొయినాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల నేత వేల ఏండ్ల నుండి అనచబడ్డ జాతుల నెత్తుటి చుక్కై పోరాడి అమరుడై నిరుపేదలకు ఇండ్ల పట్టాలు అందేలా చూసి, తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా పేదవాడి కంచంలో అన్నం మెత్తుకై నేలకొరిగిన లింగం గౌడ్ విగ్రహాన్ని రోడ్డు వైడింగ్‌లో తొలగించ కూడదని ప్రభుత్వం మరి పెద్దలు కలిసి స్థూపం డివైడర్‌గా వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యాదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు, మంగళవారం మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామంలోని బడుగుబలహీన వర్గాల నేత ఆనాటి ఉద్యమంలో ఇండ్లో స్థలాల కోసం సుదీర్ఘమైన పోరాటం చేసి నేల కొరిగిన లింగం గౌడ్ స్థూపాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ నాయకుడు కన్వినర్ కె. రామస్వామి, మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ బృందంతో కలిసి స్థూపాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు అందరికి సుపరిచితుడైనటువంటి గోప్ప వ్యక్తి యొ క్క స్థూపం అమరవీరుల చరిత్ర ఇప్పటి సమాజానికి ఎంతో అవసరమన్నారు, లింగం గౌడ్ స్థూపాన్ని రోడ్డు వైడింగ్‌లో తోలగించ కుండా ప్రభుత్వం పునరా లోచన చేసి స్థూపాన్ని యధా స్థానంలో ఉంచాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శంకర్, జలీల్, వెంకటయ్య, సీపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫాతిమా షేక్ చరిత్రపై వ్యాసరచన పోటీలు

**తాండూరు టౌన్ జనవరి10,ప్రభాతవార్త :** ఫాతిమా షేక్ జన్మదిన పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఆమె యొక్క జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు చేతులు మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దీప నర్సింహులు మాట్లాడుతూ... ఫాతిమా షేక్ ఉమెన్స్,చిల్డ్రన్ ఎడ్యుకేషన్ కోసం ఇంతగానో కృషి చేయడం జరిగిందని అంతేకాకుండా ఆమె భారతదేశం మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలుగా పని చేయడం జరిగిందని ఆమెను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అదేవిధంగా పట్టణ అధ్యక్షుడు అప్పు మాట్లాడుతూ..ఫాతిమా షేక్ జీవిత చరిత్రను విద్యార్థులు చదవాలని విద్యార్థుల దశ నుంచే ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని అదేవిధంగా ఆమె పుట్టిన రోజు దినాన్ని అధికారికంగా జరపాలని ఈవిషయాన్ని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థి విభాగం ఇంచార్జీ జిలాని మాట్లాడుతూ...ఫాతిమా షేక్ జీవిత చరిత్రను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసినటువంటి సావిత్రిబాయి పూలేతో కలిసి ఫాతిమా షేక కుల రహిత సమాజం కోసం కూడా కృషి చేయడం జరిగిందని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫెరోస్ ఖాన్,ప్రభుత్వ డిగ్రి కళాశాల అధ్యక్షుడు మజార్,యువ నాయకులు డేవిడ్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మహేష్

**షాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :**

యువత క్రీడల్లో రాణించి గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని నెహ్రూ యువకేంద్రం మండల కోఆర్డినేటర్ దాదె మహేష్ తెలిపారు. కక్కులూర్ గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు యాదగిరి, నర్సింలు, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

### పెద్దేముల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న సామాజిక తనిఖీలు




సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**పెద్దేముల్, జనవరి 10, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 13వ విడత సామాజిక తనిఖీలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా నిర్వహించిన ప్రజావేదికలో మండలంలోని జనగాం, మన్సాన్‌పల్లి, కొండాపూర్,గాజీపూర్, జైరాంతాండా, పాషపూర్ తదితర గ్రామాల వివరాలను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా పనిచేసిన కూలీల రిజిస్టర్లలో యంపిడిఓ, సీఈఓ, ఏపిఓల సంతకాలు లేకపోవడం, పాత మస్టర్‌కు బదులుగా కొత్త మస్టర్‌ను తయారుచేసి చూపించడం, మస్టర్లలో రికార్డు లేకపోవడం, యంబి బుక్ రికార్డు చేయకుండానే చెల్లింపులు చేయడం, పనిచేసిన పొలాలలో నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తదితర అంశాలు వెలుగు చూసాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ క్రిష్ణన్, అదిషనల్ డిఆర్‌డిఓ స్టెవెన్‌నీల్, అంబుడ్స్‌మెన్ రాములు, ఏవిఎం భార్గవి,ఎస్ఆర్‌పీలు చెన్నకేశవులు, యాదగిరి, యంపిడిఓ లక్ష్మయ్య, యంపిపి అనురాధరమేష్, జడ్‌పిటిసి ధారాసింగ్, ఎపిఓ లక్ష్మిదేవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలపై గ్రామసభలో నిలదీసిన కాచవాని సింగారం గ్రామస్తులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:**

గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాచవాని సింగారం గ్రామ సభలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులను నిలదీశారు. గ్రామంలో తాగు నీటితో పాటు మురుగు కాల్వల నిర్మాణం, సీసీ రోడ్లు తదితర సమస్యలపై గ్రామస్తులు ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. గ్రామస్తులు అడిగిన అభివృద్ధి పనులపై తీర్మానం చేసినట్లు సర్పంచ్ వెంకట్ రెడ్డి తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కల పరిరక్షణలో తగు చర్యలు తీసుకోవాలని గ్రామ సభలో చర్చించినట్లు తెలిపారు. సర్పంచ్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కర్రె జంగమ్మ, కార్యదర్శి డి. వేణుగోపాల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ సిహెచ్. గీత, వార్డు సభ్యులు లలిత, నవీన్, శ్యామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని మిరాలం కుంట వద్ద చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా డి. ప్రియాంక, ద్వితీయ విజేతగా పి. సుప్రియ, తదుపరి వరుసగా శ్వేత, సంధ్య, వనజలు విజేతలుగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు చైర్మన్ చేతుల మీదుగా ప్రోత్సాహక నగదు బహుమతి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, చింతల రాజశేఖర్, బి. మమతరాణి, ఎన్. లక్ష్మీ, ఎస్. సుధాలక్ష్మీ, ఎ. శైలజ, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఎ. బాల్ రెడ్డి, బి. జగన్‌మోహన్ రెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

## అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఖాజా అహ్మద్‌పల్లి బ్రిడ్జీ మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, జనవరి 10ప్రభాతవార్త**

అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డుతో పాటు వివిధ వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఆయా వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ...వారికి కావాల్సిన వసతులను అడిగి తెసుకున్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.అనంతరం వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాడ వాడకు సుపరిపాలన అందించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్,రమేష్‌లతో పాటు మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఖాజా అహ్మద్‌పల్లి బ్రిడ్జీ మరమ్మతులకు రూ. 40లక్షలు:**

కొడంగల్ మండల పరిధిలోని ఖాజా అహ్మద్‌పల్లి బ్రిడ్జీ మరమ్మత్తు పనులకు గాను రూ. 40లక్షలు మంజూరీ చేయించినట్లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం బ్రిడ్జీ మరమ్మత్తు పనులను ప్రారంబించారు.బ్రిడ్జీ మరమ్మత్తు పనులను నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని సంభందిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు కాశప్ప,వెంకట్‌రెడ్డి, గోవిందు,శంకర్ నాయక్,సయ్యద్ అంజద్,మున్సిపల్ కౌన్సిలర్ మధుసదన్‌యాదవ్‌లతో పాటు నాయకులు గోడల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుమ్మరి కులస్తులకు ఉచిత కరెంట్ అందించేందుకు కృషి చేస్తా:**

కుమ్మరి కులస్తులకు ఉచిత కరెంట్ సరఫరా కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుమ్మరి సంఘం అద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు.అనంతరం కుమ్మరి సంఘం ప్రతినిధులతో చర్చించారు.కుమ్మరి కులస్దులకు ప్రభుత్వం నాయిబ్రాహ్మణులు, రజకులకు ఇస్తున్న తరహాలో ఉచిత కరెంట్ ఇప్పించాలని సంఘం ప్రతినిధులు కోరారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతు త్వరలోనే సీఎం కేసీఆర్‌ను కలిసి కుమ్మరుల ఆర్ధిక పరిస్దితులు,జీవన విధానం వివరించి వారి ఆదాయం పెంచేందుకు అవసరమైన సూచనలుగా ఉచిత విద్యుత్ అందించాల్సిన అవసరం వివరించి సానుకూలమైన ఫలాలరను సాధిస్తామని చెప్పారు.అలాగే కొడంగల్ పట్టణంలో కుమ్మరి శాలివాహన ప్రజాపతి భవనం నిర్మాణం కోసం ఇప్పటికే రూ. 10లక్షలు అందించామని అదనంగా మరో రూ.10లక్షలు అందించి మూడు నెలల్లో భవన నిర్మాణ పనులను పూర్తి చేసి తానే స్వయంగా ప్రారంబిస్తానని తెలిపారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థికంగా అదుకుంటుందని అన్నారు.కులవృత్తులపై జీవిస్తున్న కుమ్మరులకు శిక్షణ ఇప్పించి ఆధునిక యంత్రాలను అందిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ భీములు,సంఘం జాతీయ కార్యదర్శి కుమ్మరి యాదగిరి,రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ శివశంకర్,మండల నాయకులు నారాయణ,శ్రీను,మాజీ సర్పంచ్ మొగులయ్య,వెంకటయ్య,జనార్దన్ ఉన్నారు.

# ప్రతి రైతు అభివృద్ధి సాధించాలి

-ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**కుల్కచర్ల;జనవరి 10,ప్రభాతవార్త :**

4కోట్ల టర్నోవర్ కలిగిన కుల్కచర్ల సహకార సంఘం నేడు 40కోట్లకు చేరిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు.రైతులకు,చిన్న తరహా పరిశ్రమలకు సకాలంలో రుణాలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న సంస్థగా పేరు గడించిందని తెలిపారు.ఈ మేరకు మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేషపెట్టిందని ఆయన తెలిపారు.పంట రుణాలతో పాటు వ్యాపార దుకాణాల వారికి తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నామని తెలిపారు.రైతుల కోసం పాత పిఏసిఎస్ భవనం స్థలంలో 45లక్షలతో కళ్యాణ మండపం నిర్మిస్తున్నామని తిర్మలాపూర్ గేట్ సమీపంలో రైస్‌మిల్లు,గోదాం పనులు పూర్తి కావస్తున్నాయని సుమారు కోటి రూపాయలతో చేపట్టిన పిఏసిఎస్ నూతన భవనాన్ని ఫిబ్రవరి నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.వ్యక్తిగత రుణాలతో పాటు గృహ నిర్మాణానికి హౌసింగ్ లోన్లు ఉన్నత చదువులకై విదేశాలకు వెళ్లే విద్యార్థులకు 25లక్షల వరకు రుణాలు అందిస్తున్నామన్నారు.సిఎం కేసిఆర్ సూచనలతో పిఏసిఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిఇఒలను సెక్రటరీలుగా మారుస్తూ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత బదిలీలు కల్పించేందుకు అన్ని చర్యఉ తీసుకుంటున్నామన్నారు.విలేఖరుల సమావేశం అనంతరం కుల్కచర్ల మండల పరిదిలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన రైతు బర్క పోచయ్య ఇటీవలే చనిపోవడం జరిగింది.కుల్కచర్ల సహకార సంఘంలో అతను సభ్యుడై ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు సొసైటి ద్వార 9వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజి చైర్మన్ నాగరాజు,జడ్‌పిటిసి రాందాస్‌నాయక్,డైరెక్టర్లు కొండయ్య,కటికె నర్సిములు, ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ రాంలాల్,బిఆర్ఎస్ పార్టి నాయకులు జోగు వెంకటయ్య,కనకం మొగులయ్య,తుల్సీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే




చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

**దోమ.జనవరి 10 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి చెక్కులు ఆడపిల్లల తల్లితండ్రులకు ఎంతోభరోసాను అందిస్తుందని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.సోమవారం నాడు దోమ మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నుండి మంజురు అయ్యిన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం,ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణ ప్రజలకు అన్నిరకాలుగా లబ్ది చేకూరుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుజరిగి ఆడపిల్ల పుట్టితే 12 వేల రూపాయలు,కేసిఆర్ కిట్టు అందించడము జరుగుతుందని అన్నారు.దోమ మండలంలో 140 షాదిముబారక్,కళ్యాణలక్ష్మి,చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమములో యంపిపి అనుసూయ,జడ్‌పిటిసి నాగిరెడ్డి,తహసీల్‌దార్ సాహిదాబేగం,పర్గి మార్కెట్‌కమిటి చైర్మెన్ సురేందర్,వైస్‌యంపిపి మల్లేశం,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి,మండల రైతుబందు సమితి అధ్యక్షులు బి.లక్ష్మయ్య,మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్,వివిద గ్రామాల సర్పంచులు,యంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

**దోమ.జనవరి 10 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులకు పదోన్నతులు,బదిలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు సానుకూలంగ ఉందని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.సోమవారంనాడు దోమ మండల కేంద్రములోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పిఆర్‌టియు క్యాలండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...317 జివో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యలను విద్యాశాఖ,అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరించే విదంగా కృసి చేస్తానని పేర్కొన్నారు.అలాగే పెండింగ్ డిఏ విషయంకూడప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో యంపిపి అనుసూయ,జడ్‌పిటిసి నాగిరెడ్డి,పాఠశాల చైర్మెన్‌జ్యోతి,యంయివో హరిశ్చందర్,పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు. చంద్రశేఖర్, అమర్నాత్, దోమ మండల అధ్యక్ష,కార్యదర్శులు కేశవులు,ప్రభాకర్‌రెడ్డి,రాష్ట్ర బాద్యులు పురందాస్, గోపాల్,నర్సిములు,కృష్ణయ్య, జిల్లాబాద్యులు,ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వీరప్ప,నాగప్ప,మెగులయ్య,అనంతయ్య,చక్రవర్తి,వాణి,స్వాతి,లు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం

**దోమ.జనవరి 10 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఉట్‌పల్లి తాండాకు చెందిన నెనావత్ దేవుజ్యానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నాడు.ఆరోగ్యం విషమించడంతో మంగళవారం మృతి చెందాడు.విసయం తెలుసుకున్న డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తాను అందుబాటులో లేక పోవడంతో తన కార్యకర్తల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ నర్సిములు మరి కొందరు మృతునికుటుంబసభ్యులకు అంత్యక్రియల కోసం 5000 వేలు నగదు అందజేశారు.ఈకార్యక్రమంలో నాయకులు, రాజేందర్, రాజు,బందెయ్య, తదితరులు పాల్గొన్నారు.

### బెంగుళూరు మహాసభకు తరలివెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**షాద్‌నగర్, జనవరి 10, (ప్రభాతవార్త) :** ఎస్సీల వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ఆమోదించి చట్టబద్దత కల్పించాలనే డిమాండ్‌తో బెంగుళూరులో నిర్వహించే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలకు మంగళవారం షాద్‌నగర్ నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహులు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పిస్తేనే సమన్యాయం జరుగుతుందని, అందుకు కేంద్రం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం కల్పించేంత వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు కొనసాగుతునే ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, రమేష్, శ్రీకాంత్, పాండు, నగభూషన్, మల్లేష్, రెన్నయ్య, రమేష్, శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## రైతుల సమస్యలను పరిష్కరించాలి



విద్యుత్ సమస్యలపై ఎస్‌ఈకి వినతి పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

**షాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :**

రైతుల సమస్యలను పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం సైబరాబాద్ ఎస్ఈ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ అధికారులకు రైతుల సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైన రైతుల సమస్యలు పరిష్కారించాలన్నారు. ఈకార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రైతులు లక్ష్మణ్‌రావు, సునీతారాణి, అంజయ్య, రాంచంద్రయ్య తదితరులు ఉన్నారు.

### పేదలకు ఇచ్చే రేషన్ బియ్యంలో జాప్యం ఎందుకు?

బిజెపి జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు ఎంకనోళ్ళ వెంకటేష్

**షాద్‌నగర్, జనవరి 10, (ప్రభాతవార్త) :** నిరుపేదలకు నెలకు 5 కిలోల ఉచిత రేషన్ బియ్యం అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు ఎంకనోళ్ల వెంకటేష్ రాష్ట్రప్రభుత్వం తీరును ప్రశ్నించారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా కరోనాతో బీదప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆసరా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గత రెండు సంవత్సరాలనుంచి అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం ఈ ఏడాది డిసెంబర్ వరకు కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారని, ఆ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక్కరికి 5 కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం అందజేయాల్సింది పోయి జాప్యం చేస్తూ బీద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన మండి పడ్డారు. అంత్యోదయా యోజన కింద బీద ప్రజలకు అందించే రేషన్ బియ్యానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలని 2 లక్షల కోట్ల రూపాయలను భరిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రేషన్ షాపుల్లోకి వచ్చిన బియ్యం బీద ప్రజలకు అందించకుండా జాప్యం చేస్తుందని, ఒక వైపు సంక్రాంతి పండుగ వస్తున్న ఇప్పటి వరకు ఈ నెల రేషన్ బియ్యం అందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం బీద ప్రజలకు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేషన్ బియ్యం సకాలంలో సరఫరా చేయాలి

-కేంద్ర పథకాలపై రాష్ట్రం నిర్లక్ష్యం: ఎంపిపి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని లబ్దిదారులకు సకాలంలో అందించడంలో రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యం చేస్తుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మింగేసిందన్నారు. ప్రతి నెల మొదటి వారంలో లబ్దిదారులకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యం 10 తేదీ దాటినా సరఫరా చేయడం లేదని సంక్రాంతి పండుగకు అందించకుంటే పేదలు ఏలా జరుపుకుంటారని ప్రశ్నించారు. కేంద్రం ఏడాదికి రెండు లక్షల కోట్ల రుపాయలు ఖర్చు చేస్తూ ఐదు కిలోలు ఇవ్వాల్సిన బియ్యాన్ని 10 కిలోలకు పెంచిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఇంకా ప్రజలకు అందకుండా చేస్తుందని దుయ్యబట్టారు. 100 కోట్లు ఖర్చు పెట్టి చీరలు అందిస్తూ వెయ్యి కోట్ల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సర్కారు కేసీఆర్ కుటుంబానికి మేలు చేసేలా చేస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల కోసం దాదాపు 20 వేల కోట్లు, దేశ ప్రజల కోసం 4 లక్షల కోట్ల రుపాయలు కేటాయించి పేదలకు కేంద్రంలోని పీఎం నరేంద్రమోదీ ప్రభుత్వం పీడీఎస్ ద్వారా బియ్యం అందిస్తుందన్నారు. రేషన్ బియ్యం సకాలంలో అందించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిపి సూచించారు. ఈసమావేశంలో ఉపసర్పంచ్ మాయ నరేశ్, నాయకులు బసవ రాజుగౌడ్, పాముకుంట్ల బాల్‌రాజ్‌గౌడ్, కొత్త బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతకొడంగల్ పాఠశాలలో ముగ్గుల పోటీలు



పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం

**కొడంగల్, జనవరి 10ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ముగ్గుల(రంగవల్లి) పోటీలు నిర్వహించారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో అలరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్,ఉపాధ్యాయురాలు సంధ్య, పాఠశాల ఎస్ఎంసీ చెర్మెన్ అంజనేయులు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడే మర్పల్లి సర్వసభ్య సమావేశం

**మర్పల్లి జనవరి10 ప్రభాతవార్త :** మర్పల్లి మండల సర్వ సభ్య సమావేశం బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షురాలు బట్టు లలితారమేష్ తెలిపారు.ఎంపీడీవై కారాలయంలోని సమావేశం హాల్లో జరుగుతుందని,ఈసమావేశానికి ఎంపీటీసీలు,సర్పంచ్‌లు అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

-టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద టిపిసిసి కార్యదర్శి దండెం రెడ్డి ఆధ్వర్యంలో ఓమిని ఆసుపత్రి సహకారంతో బుదవారం ఉచిత మేగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ శిభిరంలో యాభై మంది వైద్యులు పాల్గొని వివిద రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.అదేవిదంగా వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.ఈ ఉచిత వైద్య శిభిరానికి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### భారత్ జోడో యాత్రకు మద్దతుగా సమావేశం

-మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్



సమావేశంలో పాల్గొన్న నాయకులు

**బొంరాస్‌పేట్,జనవరి10,ప్రభాతవార్త :**

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఈ నెల 26వ తేదిన జమ్మూ కాశ్మీర్‌లో ముగుస్తుందని మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ తెలిపారు.యాత్ర ముగింపు సందర్భంగా మండల పరిధిలోని ప్రతిగ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే పనులనుప్రజలకు వివరించి గ్రామాల్లో పాదయాత్ర చేయాలని పార్టీ నాయకులకు వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్‌రాములుగౌడ్, వెంకటయ్య, రాంరెడ్డి, ఖాజా,రవినాయక్,ముత్యానాయక్,నర్సిమనాయుడు,కిష్టప్ప,సంతోష్‌కుమార్, వివిధ గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడిబయటి పిల్లల సర్వే



ఉపాధ్యాయులతో కలిసి సర్వే నిర్వహిస్తున్న సిఆర్‌పి

**బొంరాస్‌పేట్,జనవరి10,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మదన్‌పల్లితాండలో మంగళవారం నాడు బడిబయటి పిల్లల సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులు, సిఆర్‌పి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...బడికి వెళ్ళే వయస్సు ఉన్న 6నుండి 19సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు బడిలో ఉండాలని సూచించారు.తాండలో 8మంది బడిమానివేసిన విద్యార్థులను గుర్తించడం జరిగిందని వారు తెలిపారు.ఉపాధ్యాయులు,సిఆర్‌పివిద్యార్థులను తిరిగి పాఠశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం శ్రీనివాస్,ఐఈడి టీజర్ వేణుగోపాల్,సిఆర్‌పి సోమ్లనాయక్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**బొంరాస్‌పేట్,జనవరి10,ప్రభాతవార్త :** దుద్యాల్ మండల పరిధిలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మంగళవారం నాడు పరామర్శించారు.రోడ్డుప్రమాదంలో గాయపడిన దుద్యాల్ పార్టీ నాయకులు మాదిరేపల్లి పెంటప్ప,అనారోగ్యంతో బాధపడుతున్న మాసుల హన్మంతును ఎమ్మెల్యే పరామర్శించారు.అనంతరం రోటిబండతాండలో మృతి చెందిన పార్టీ కార్యకర్త మృతదేహనికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శిండం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చాంద్‌పాష,ఎంపిటీసి ఎల్లప్ప,యుత్ నాయకులు నరేష్‌గౌడ్,ఫరీద్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బిఎంఆర్

**చౌడపూర్ జనవరి10,ప్రభాతవార్త :**

ఆపదలో నేనున్నానంటూ పేదలకు అండగా నిలుస్తున్న బిఎంఆర్ ఫౌండేషన్ సేవలు నిరంతరం జరుగుతునే ఉన్నాయి.మండల పరిధిలోని హన్మయపల్లి గ్రామానికి చెందిన కటారి రాములు,చెట్టుపైనుండి పడి కాలు విరిగింది.ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అందుబాటులో లేకున్నా తన అనుచరులతో బిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా బాధితుడికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అందించిన వారిలో పాల నర్సింలు, యాదయ్య, రాజు, కృష్ణయ్య,తదితరులు ఉన్నారు.

